ఓసీపీ సందర్శన

శ్రీరాంపూర్, ఆగస్టు 22 : శ్రీరాంపూర్ ఏరియా ఓసీపీని గురువారం ఎన్విరాన్‌మెంట్ జీఎం మనోహర్ సందర్శించారు. ఇన్‌చార్జి జీఎం శ్రీనిఆస్, ఎస్ఓటూజీఎం సత్యనారాయణతో కలిసి ఓసీపీ వ్యూపాయింట్ నుంచి క్వారీని, పనిస్థలాలను పరిశీలించారు. అనంతరం ఓసీపీ ఆవరణలో మొక్కలు నాటారు. మేనేజర్ బ్రహ్మాజీరావు, ఏరియా ఎన్విరాన్‌మెంట్ ఆఫీసర్ హనుమాన్‌గౌడ్ పాల్గొన్నారు. అలాగే జీఎం ఆఫీస్‌లో ఇన్‌చార్జి జీఎం టీ శ్రీనివాస్ అధ్యక్షతన అధికారులతో ఎన్విరాన్‌మెంట్‌పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇందులో ఈ కార్యక్రమంలో ఎస్ఓటూ జీఎం ఎన్ సత్యనారాయణ, ఏజీఎం ఫైనాన్స్ మురళీధర్, ఇందారం ఉపరితల గని ప్రాజెక్టు ఆఫీసర్ ఏవీ రెడ్డి, ఏజెంట్లు గోపాల్‌సింగ్, శ్రీధర్, ఈఈ చంద్రశేఖర్‌రెడ్డి, మందమర్రి కాసిపేట పీవో చంద్రశేఖర్, పర్యావరణ అధికారి రమేశ్, ఎస్టీపీపీ పర్యావరణ అధికారి వాసుదేవన్ పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు నుంచి పడి మహిళకు గాయాలు

లక్షెట్టిపేట,ఆగస్టు 22 : లక్షెట్టిపేట పట్టణంలోని ఐబీ వద్ద ఆర్టీసీ బస్సు నుంచి పడి వెల్గటూర్ గ్రామానికి చెందిన ఓరుగంటి విజయ అలియాస్ నీలిమ తలకు బలమైన గాయమైంది. విజయ పట్టణంలోని సుమంగళి బట్టల దుకాణంలో పని చేస్తున్నది. వెల్గటూర్‌లో కరీంనగర్-2 డిపో బస్సు ఎక్కి, లక్షెట్టిపేటకు వస్తున్నది. ఐబీ వద్ద బస్సు దిగే సమయంలో డ్రైవర్ లచ్చయ్య ముందుకుపోనివ్వడంతో కిందపడింది. స్థానికులు ప్రైవేటు దవాఖానలో చికిత్స చేయించారు. విషయం తెలుసుకున్న లక్షెట్టిపేట ఎస్ఐ-2 పనాస రాజయ్య ప్రమాద స్థలానికి చేరకొని, డ్రైవర్‌తో మాట్లాడారు. మహిళను స్కానింగ్ కోసం మంచిర్యాల తీసుకెళ్లాలని ఆదేశించారు. గాయపడ్డ మహిళను స్థానిక పోలీస్ స్టేషన్‌కు వచ్చి దరఖాస్తు ఇవ్వాలని సూచించారు.

క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపించాలి

ఆసిఫాబాద్ టౌన్, ఆగస్టు 22 : ఎల్ఆర్ఎస్-2020 పథకంలో వచ్చిన దరఖాస్తులపై క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపించాలని కుమ్రం భీం ఆసిఫాబాద్ అదనపు కలెక్టర్ దీపక్ తివారీ అన్నారు. కలెక్టరేట్‌లో గురువారం కమిటీ సభ్యులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారుల శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. పంచాయతీ కార్యదర్శి, గిర్దావార్, ఇరిగేషన్ అధికారులతో బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వ భూములు, నీటిపారుదల శాఖ సంబంధిత భూములు, నాలా భూములు కొనుగోలు చేసిన వాటి రికార్డులను స్పష్టంగా పరిశీలించడంతోపాటు, ఇండ్ల స్థలాల పత్రాలు పరిశీలించాలని తెలిపారు. డివిజనల్ పంచాయతీ అధికారి ఉమర్ హుస్సేన్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అధికారులకు సన్మానం

శ్రీరాంపూర్, ఆగస్టు 22 : శ్రీరాంపూర్ ఎస్సార్పీ-3 గనికి నూతనంగా వచ్చిన మేనేజర్ వెంకట్‌రావు, బదిలీపై వెళ్తున్న ఆర్కే-5 గ్రూప్ ఏజెంట్ ఏవీ రెడ్డిని గురువారం టీబీజీకేఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలి సి, సన్మానించారు. టీబీజీకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే సురేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు పెట్టం లక్ష్మణ్, కేంద్ర సంయుక్త కార్యదర్శి పానగంటి సత్త య్య, కేంద్ర చీఫ్ ఆర్గనైజింగ్ కార్యద ర్శి పొగాకు రమేశ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి అన్వేష్‌రెడ్డి, డివిజన్ నాయకులు సాదుల భాస్కర్, ఉత్తేజ్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, అల్లం రాజయ్య, గంధం రాజే శం, నరేశ్, సల్ల ప్రశాంత్ ముత్యాల రమేశ్, గొర్ల సంతోష్, మాధవరెడ్డి, పానగంటి తిరుపతి, వినయ్, మల్ల య్య, కిషోర్, వెంకన్న, మధూకర్, రాజేందర్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

బెల్లంపల్లి, ఆగస్టు 22 : బెల్లంపల్లి పట్టణంలోని పోస్టాఫీస్ బస్తీకి చెందిన బీఆర్ఎస్ మైనార్టీ పట్టణ ఉపాధ్యక్షుడు అలీని గురువారం మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, మాజీ మంత్రి బోడ జనార్దన్ పరామర్శించారు. అలీ తల్లి ఇటీవల మృతి చెందగా, వారి ఇంటికి వెళ్లి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

ఇళ్లు కూల్చివేశారని ధర్నా

బెల్లంపల్లి, ఆగస్టు 22 : బెల్లంపల్లి సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల వెనుక నిర్మించుకున్న ఇళ్లను కూల్చివేశారని ఆరోపిస్తూ బాధితులు గురువారం తహసీల్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ప్రధాన గేటు ఎదుట బైఠాయించి కార్యాలయంలోని రాకపోకలను అడ్డుకున్నారు. వన్‌టౌన్ ఎస్‌హెచ్‌వో దేవయ్య, తాళ్లగురిజాల ఎస్ఐ చుంచు రమేశ్ అక్కడికి వెళ్లి, వివరాలు తెలుసుకున్నారు. బాధితులు మాట్లాడుతూ.. గతంలో శివాలయం ముందు, బూధ గెస్ట్‌హౌస్ ముందు నిర్మాణాలు చేపడితే కూల్చివేశారని తెలిపారు. గురుకుల పాఠశాల వెనుక ఇటీవల నిర్మాణాలు చేపడుతుండడంతో కూల్చివేశారని ఆందోళన వ్యక్తం చేశారు. నిరుపేదలమైన తమకు స్థలం కేటాయించాలని కోరారు. తహసీల్దార్ ప్రసాద్‌కు వినతిపత్రం సమర్పించారు.

మోసం చేసినవారిపై చర్యలు తీసుకోవాలి

దండేపల్లి, ఆగస్టు 22 : ముద్ర రుణం ఇప్పిస్తానని మోసం చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని మండలంలోని మాదాపూర్ గ్రామానికి చెందిన బాధితుడు శంకర్ దండేపల్లి పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ ఉదయ్‌కిరణ్‌కు ఫిర్యాదు చేశాడు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. మాదాపూర్‌కు చెందిన ఆవునూరి శంకర్ సెంట్రింగ్ పని చేస్తుండేవాడు. పనిని అభివృద్ధి చేసుకునేందుకు ఎస్బీఐ బ్యాంకులో ముద్ర రుణం ఇప్పిస్తానని అదే గ్రామానికి చెందిన బల్సు వినోద్ కుమార్.. శంకర్ నుంచి ధ్రువపత్రాలు తీసుకున్నాడు. దీంతో పాటు రూ.2.80 లక్షలు డిపాజిట్ చేయించాడు. కొటేషన్‌ను జగిత్యాలకు చెందిన కృష్ణ ఇంజినీరింగ్ సప్లయర్ పేరిట తీయించాడు. వారి జీఎస్టీ నంబర్‌తో జతచేసిన బ్యాంక్ ఖాతా నంబర్‌కు బదులు వేరే నంబర్ వేసుకున్నారు. డిపాజిట్ చేసిన రూ.2.80 లక్షలకు రూ.9.60 లక్షలు కలిపి బ్యాంకు అధికారులు మొత్తం రూ.12,00,060ను మార్చి 24న మంజూరు చేశారు. ఆ మొత్తాన్ని కొటేషన్ ఇచ్చిన వ్యక్తికి కాకుండా వేరే ఖాతా నంబర్‌లో డ్రా చేసుకున్నాడు. జమచేసిన డబ్బు సేవింగ్ ఖాతాలో ఉంచుతానని శంకర్‌తో చెప్పాడు. అనంతరం మొత్తం విత్ డ్రా చేసుకున్నాడు. రుణం రాకపోయినా బ్యాంకు అధికారులు ఒత్తిడి చేసి, శంకర్ నుంచి రెండు ఈఎంఐలు కట్టించారు. నోటీసులు జారీ చేశారు. రికవరీ అధికారులతో ఫోన్లు చేసి, ఇబ్బంది పెడుతున్నారు. తాను పంపిన ధ్రువపత్రాలు జతపర్చకుండా బ్యాంకు అధికారులు తప్పుడు పత్రాలు జతచేశారని వాపోయాడు. విచారణ జరిపి, వినోద్‌కుమార్‌పై, బ్యాంకు సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని కోరాడు.

బాస్కెట్ బాల్ పోటీలకు ఎంపిక

జన్నారం, ఆగస్టు 22 : ఉమ్మడి అదిలాబాద్ జోనల్‌స్థాయి పోటీలకు స్థానిక స్లేట్ హైస్కూల్ విద్యార్థులు అండర్-17లో జీ సాయిచరణ్, వీ రోషన్‌రావు, ఆయేష, అండర్-14లో అభినవ్, శ్రీశాంత్, అక్షిత, చైత్ర ఎంపికైనట్లు చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర హైస్కూల్‌లో నిర్వహించిన జిల్లాస్థాయి పోటీల్లో ప్రతిభ చూపినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ ఏనుగు శ్రీకాంత్‌రెడ్డి, డైరెక్టర్ రజిత రెడ్డి, ప్రిన్సిపాల్, శిరీష్, బీ కృష్ణ పాల్గొన్నారు.

ఇరాక్‌లో చింతగూడవాసి మృతి

జన్నారం, అగస్టు 22 : చింతగూడకు చెందిన సంపంగి రాజమల్లు(35) ఇరాక్ దేశంలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. 2017లో బతుకుదేరువు కోసం ఇరాక్ వెళ్లిన రాజమల్లు మృతి చెందడంతో తల్లిదండ్రులు రాజవ్వ, పెద్ద మల్లయ్య బోరున విలపించారు. కోడు మృతదేహాన్ని రాష్ట్ర ప్రభుత్వం స్వగ్రామానికి తెప్పించాలని కోరారు.

AUGUST
2వ వారం
తంగలాన్
సంధ్య 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
MYTHRI THEATRES
విమల్ - బాలానగర్ (Fully Renovatedతో ప్రారంభ చిత్రం)
భ్రమరాంబ - కూకట్‌పల్లి, మెగా ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
తాళ్ళూరి - ఇ.సి.ఐ.ఎల్
విజేత ఎ/సి - బోరబండ
వైజయంతి - నాచారం
ఘాపర్ - బాలాపూర్
శ్రీరమణ 70 - అంబర్‌పేట్
PVR ఆర్.కె - బంజారాహిల్స్
PVR పెంట్రల్‌మాల్- పంజాగుట్ట
PVR ఇనార్బిట్‌మాల్- మాదాపూర్
PVR నెక్షప్ మాల్ - కూకట్‌పల్లి
PVR గలేరియా - పంజాగుట్ట
PVR పీవీఆర్- ఎర్రమంజిల్
PVR పీవీఆర్ - మూసారంబాగ్
PVR ప్రెస్టన్ ప్లై మ్ - గచ్చిబౌలి
PVR ఐకాన్ - హైటెక్ సిటీ
PVR ATRIUM మాల్-గచ్చిబౌలి
పుష్ప ఎ/సి - వనస్థలిపురం
శ్రీలక్ష్మి ఎ/సి - కర్మన్‌ఘాట్
భుజంగ ఎ/సి - జీడిమెట్ల
ముకుంద్ ఎ/సి - మేడ్చల్
PVR ఎప్ఐ ఎ/సి - మల్లాపూర్
ఐనాక్స్ - బంజారాహిల్స్
జి.ఎప్.ఎమ్ - మణినాగూడ
ఎం.పి.మాల్- కాచిగూడ
పశ్వనెక్షిప్ మాల్ట్ - కవాడిగూడ
అశోక ఎ/సి - వై.జంక్షన్
ఎఎంఆర్- మౌలాలి
ప్లాటిపమ్- అమీర్‌పేట్
ప్రైమ్‌మాల్- సనత్‌నగర్
ప్లాటిపమ్ - గచ్చిబౌలి
మీరజ్ ఫినిమాప్ - దిల్‌సుఖ్‌నగర్
మీరజ్ ఫినిమాప్ - ఐడిపిఎల్
మీరజ్ ఫినిమాప్ - చందానగర్
రాఘవేంద్ర- మల్కాజ్‌గిరి
లక్ష్మినరసింహా- మియాపూర్
గణేష్ ఎ/సి - శంషాబాద్
సాయిరంగ - మియాపూర్
శ్రీరాములు - మూసాపేట్
శ్రీకృష్ణ ఎ/సి - ఉప్పల్
లులు మాల్- కూకట్‌పల్లి
CCPL- మల్కాజ్‌గిరి
డి.ఎప్.ఎల్-ఉప్పల్
మంత్రామాల్ - అత్తాపూర్
శుభ ఎ/సి - శాలిబండ
మీరజ్ ఫినిమాప్ - దిల్‌సుఖ్‌నగర్
మీరజ్ ఫినిమాప్ - ఐడిపిఎల్
మీరజ్ ఫినిమాప్ - చందానగర్
రాఘవేంద్ర- మల్కాజ్‌గిరి
లక్ష్మినరసింహా- మియాపూర్
శివశక్తి ఎ/సి - కాప్రా
పంచీత ఎ/సి